www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 174 | గురువారం, మార్చి 14 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో
# కాంగ్రెస్ విఫలం

- సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏర్పాటులో జాప్యం
- రానున్న రోజుల్లో అగ్రగామిగా నిలవనున్న భారత్
- సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన




**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ. 1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు

మిగతా 2లో...

## ఇకనుంచి వాహన
# రిజిస్ట్రేషన్‌లలో టిజి

- కేంద్ర ఉపరితల రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం ఞూ పేరును ఞుఉగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించార. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని

మిగతా 2లో...

## మరో రెండు సీట్లకు
# కేసీఆర్ అభ్యర్థుల ప్రకటన

- చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం
- వరంగల్ స్థానంలో కడియం తనయ డాక్టర్ కావ్యకు ఛాన్స్
- పార్టీ ముఖ్యనేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్న అధినేత



**హైదరాబాద్,(క్విక్ టుడే):** వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రా యాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థు లను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్,

మిగతా 2లో...

## బీజేపీ రెండో
# జాబితా విడుదల

- జాబితాలో 72 మందికి చోటు
- తెలంగాణ నుంచి మరో ఆరుగురికి స్థానం
- ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ సోమం బాపూరావుకు చేయి
- మాజీ ఎంపీ గోడం నగేశ్‌కు అవకాశం
- మహబూబ్‌నగర్‌లో డికె అరుణ, మెదక్‌లో రఘునందన్
- మహబూబాబాద్‌లో సీతారాం నాయక్... నల్లగొండలో సైదిరెడ్డి

పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్
జితేందర్ రెడ్డిని పక్కన పెట్టిన బిజెపి అధిష్టానం



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** బీజేపీ రెండో జాబితా విడుదలైంది. 72 మందితో కూడిన సెకండ్ లిస్టును ప్రకటించగా తెలంగాణ నుంచి ఆరుగురికి చోటు లభించింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, మహబూబాబాద్ సీతారం నాయక్, మహబూబ్ నగర్ నుంచి డీకే ఆరుణ పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఫస్ట్ లిస్టులో 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ తాజా జాబితాతో తెలంగాణలో మొత్తం 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్ లో పెట్టింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో ఆయన కేసీఆర్ తో భేటీ అయ్యారు. ఇక ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు, మహబూబ్ నగర్ సీటు ఆశించిన జితేందర్ రెడ్డిలకు అధిష్టానం బిగ్ షాకిచ్చింది. మొత్తం 10 రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలికి సంబంధించిన అభ్యర్థులనూ బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ(2), గుజరాత్(7), హరియాణా(6), హిమాచల్ ప్రదేశ్(2), కర్ణాటక(20), మధ్యప్రదేశ్(5),

మిగతా 2లో...

## కేసీఆర్ అత్యాశకు
# కాళేశ్వరం బలి

- అవినీతి అన్నారం, సుందిళ్లకు కూడా పాకింది
- వెన్నముకలాంటి మేడిగడ్డ కుంగితే పన్నుతో పోలికా
- సమస్యను చిన్నదిగా చేయడం దుర్మార్గం
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,(క్విక్ టుడే):** ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

మిగతా 2లో...

## మహిళా ఓట్లే లక్ష్యంగా
# వరాల వర్షం

**నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించిన కాంగ్రెస్ - పేద మహిళలకు ఏటా లక్ష రూపాయల బదిలీ**




**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** మహిళా ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపించింది. స్త్రీల సంక్షేమమే లక్ష్యంగా నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష నగదును బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది .ఈ పథకాల ద్వారా ఏటా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. మహాలక్ష్మి, ఆధి ఆబది పూరా హక్, శక్తి కా సమ్మాన్, అధికార్ మైత్రి, సావిత్రీబాయి పూలే హాస్టల్ వంటి ఐదు గ్యారెంటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరిగే కొత్త రిక్రూట్‌మెంట్లలో సగానికిపైగా మహిళలకు జర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరాలు వెల్లడించారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న

మిగతా 2లో...



## వైద్యశాఖ పోస్టుల భర్తీకి
# ఆర్థిక శాఖ అనుమతి

- ఖాళీగా ఉన్న 4,356 పోస్టులకు గ్రీన్ సిగ్నల్
- కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ

తెలంగాణ రాష్ట్రం వైద్య శాఖలో ఖాళీలను భర్తీకి చేయడానికి ఆర్థిక శాఖ అనుమతిస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 2లో

## సమాజం ఛీత్కరించినా
# కేసీఆర్‌కు బుద్ధిరాలే



- కరీంనగర్ సభలో కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెప్పాడు
- కేంద్రం నిధులిస్తే పక్కదారి పట్టించిన ఘనుడు
- బిజెపి ఎంపీ బండి సంజయ్

వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

# ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి

మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి 'టిజిగా మార్పుచేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి. అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులపై భారం పడకుండా రవాణాశాఖ ఆ విధంగా వ్యవహరించింది. తెలంగాణలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. ఇప్పటివరకూ టీఎస్ పేరిట రిజిస్ట్రేషన్ జరగగా.. ఇకనుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాల నెంబర్ ప్లేట్లపై 'టిజి'గా మార్చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాహన రిజిస్ట్రేషన్లో టిఎస్ బదులు టిజి ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో

మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యా÷-జడెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ది పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు. 2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎ÷-లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ ఎ÷-లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా 27 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## మహిళా ఓట్లే లక్ష్యంగా వరాల వర్షం

భోజన కార్మికుల నెలవారీ ఆదాయానికి కేంద్ర ప్రభుత్వ సహకారం రెట్టింపు చేయనున్నారు. మహిళలకు వారి హక్కులపై అవగాహనతో పాటు సాధికారత కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్ ప్రొఫెషనల్‌ను నియమించనుంది. శ్రామిక మహిళలకు సురక్షితమైన ఆవాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన కార్యాలయంలో పనిచేసే మహిళలకు ఒక హాస్టల్‌ను నిర్మించనుంది. 'నారీ న్యాయ్' పేరుతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ హామీని ప్రకటించారు. అటు మహారాష్ట్రలో 'భారత్ జోడో న్యాయ్‌యాత్ర'లో ఉన్న రాహుల్ గాంధీ కూడా ఈ గ్యారెంటీకి సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇందులో మొత్తం ఐదు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రకటించింది.

## వైద్యశాఖ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

**ఖాళీగా ఉన్న 4,356 పోస్టులకు గ్రీన్ సిగ్నల్**

**కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ**

**హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ రాష్ట్రం వైద్య శాఖలో ఖాళీలను భర్తీకి చేయడానికి ఆర్థిక శాఖ అనుమతిస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల కానుంది. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాక.. వాటిలో బోధనా సిబ్బందిని నిమించేందుకు రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది. మెడికల్ కాలేజ్ ల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెండ్లు అన్ని కలిపి 4,356 పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నారు. 3,155 పోస్టులు కాంట్రాక్ట్, 1,201 మందిని గౌరవ వేతనంతో భర్తీ చేసేందుకు అనుమతులిచ్చినట్లు ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు. అందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,459, ట్యూటర్లు 412, సీనియర్ రెసిడెంట్ పోస్టులు 1,201 ఉన్నాయి. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా సత్వరమే నియామకాలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మరో రెండు సీట్లకు కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన

పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై భారాస అధినేత కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. వరంగల్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో బుధవారం సమావేశమయ్యారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితర నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణతో పాటు అభ్యర్థిత్వంపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మాజీ మంత్రులు దయాకర్‌రావు, సారయ్య.. కేసీఆర్ నివాసానికి తీసుకొచ్చారు. అభ్యర్థి ఎంపికను కేసీఆర్ నిర్ణయానికే నేతలు వదిలిపెట్టినట్లు తెలుస్తోంది. అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని అధినేత వారితో చెప్పినట్లు సమాచారం. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆరూరి రమేశ్ విముఖత చూపినట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనవసర నిర్ణయాలతో భవిష్యత్ పాడు చేసుకోవద్దని రమేశ్‌కు కేసీఆర్ సూచించినట్లు సమాచారం. అవకాశమిస్తే మరోసారి పోటీ చేస్తానని ఎంపీ పసునూరి దయాకర్ వెల్లడించారు. మరోవైపు పొత్తులకు సంబంధించి కేసీఆర్‌తో బీఎస్పీ నేతలు సమావేశమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ రాంజీ గౌతమ్ భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు, సీట్ల సర్దుబాటుపై నేతలు చర్చిస్తున్నారు. మాయావతి రాయబారిగా చర్చల్లో రాంజీగౌతమ్ పాల్గొన్నారు.

## బీజేపీ రెండో జాబితా విడుదల

మహారాష్ట్ర(20), త్రిపుర(1), ఉత్తరాఖండ్(2), దాద్రా నగర్ హవేలి(1) స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ ఇప్పటికే ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాని విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 195 మంది అభ్యర్థులతో కూడిన ఆ తొలి జాబితాలో తెలంగాణ నుంచి మొత్తం 9 మంది చోటు సంపాదించారు. ఇప్పుడు తాజాగా ఆ పార్టీ 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాని విడుదల చేసింది. ఇందులో ఆరుగురు తెలంగాణ అభ్యర్థులు స్థానం దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపిని కాదని బిఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన మాజీ ఎంపి గోడం నగేశ్‌కు స్థానం కల్పించారు. అలాగే మహబూబాబాద్‌లో కూడా మాజీ ఎంపి సీతారాం నాయక్ ఇటీవలే బిజెపిలో చేరగా ఆయనకు కూడా టిక్కెట్ కేటాయించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే శానం సైదిరెడ్డికి టిక్కెట్ ఇవ్వడం గమనార్హం. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికే టిక్కెట్లు కేటాయించారు. అందరూ ఊహించినట్లుగానే మెదక్ ఎంపి సీటును రఘునందన్ రావుకు కేటాయించారు. ఇప్పటికే మల్కాజిగిరి స్థానాన్ని ఈటెల రాజేందర్‌కు కేటాయించారు.

# సమాజం ఛీత్కరించినా కెసిఆర్‌కు బుద్ధిరాలే

**అబద్దాలు, అభూత కల్పనలతో మభ్యపెట్టే యత్నం**

**కరీంనగర్ సభలో కెసిఆర్ పచ్చి అబద్దాలు చెప్పారు**

**కేంద్రం నిధులిస్తే పక్కదారి పట్టించిన ఘనుడు**

**మండిపడ్డ బిజెపి ఎంపి బండి సంజయ్**

**కరీంనగర్,మార్చి13:** కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించిన బుద్ధిరాలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరి సభలోకేసీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చినా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం నిధులను కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు. కేంద్రం మూడు సార్లు లేఖలు రాసినా కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అడిగారు. కేంద్రం స్మార్ట్ సిటీ ఇస్తే తామే తెచ్చామని కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారని... ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై నోరెందుకు మెదపలేదని కేసీఆర్‌ను సంజయ్ ప్రశ్నించారు. కేసీఆరే పెద్ద అవినీతిపరుడంటూ సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ÷రైయ్యారు. భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్ అంటూ సంజయ్ ఆరోపించారు. అప్టాల్ 7 మండలాలు పోతే పోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్ అని అన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిందా?... కేంద్రం కదా మంజూరు చేసిందా అని సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే తాను కేంద్రానికి ఫిర్యాదు చేశానని చెప్పారు.లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్ ది అని విమర్శించారు బండి సంజయ్. కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదన్నారు. ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను తాను తీసుకొచ్చినని బండి తెలిపారు.

## కెసిఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం' అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు. భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుందన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. టీఆర్ఎస్ స్థానంలో కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని, దేశంలో గత్తెర లేప్త భూకంపం సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ కుర్చీ మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసిఆర్ పాలనలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీన ఏర్పడిందని, అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసిఆర్ గుర్తుంచుకోవాలని పొంగులేటి అన్నారు.



# అటెండర్లకు కనీస వేతనాల అమలు చేయాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మార్చి 13.(క్విక్ టుడే ) :** ఇందిరా క్రాంతి పథకంలో భాగంగా ఏర్పడిన మండల మహిళ సమైక్య కార్యాలయాలలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న అటెండర్స్ కి1800/- కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల మహిళా సమైక్యలో పనిచేస్తున్న అటెండర్స్ కు కనీస వేతనం18000/- ఇవ్వాలని డిఆర్ డిఓ టీ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం మండల మహిళా సమైక్యలు ఏర్పడినప్పుడు మండల మహిళా సమైక్య ద్వారా తీర్మానం చేసుకొని వారిని నియమించారని అప్పటినుండి ఇప్పటివరకు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీరు మైనస్ సమైక్య కార్యాలయాలలో వివిధ రకాల పనులు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో అన్ని మండలాల్లో ఒకే రకంగా వేతనాలు లేవని ఒక మండలంలో 1500, మరో మండలంలో 6000 మాత్రమే ఇస్తున్నారని, చాలీచాలని వేతనాలతో వీరు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వేతనాలు పెంచాలని ఏపీఎంలకు మొరపెట్టుకున్న ఆదాయం లేదు మీ ఇష్టం ఉంటే ఉండండి లేకపోతే వెళ్లిపోండని అంటున్నారని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వీరికి కనీస వేతనాలు గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా ఆరోగ్య బీమా కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులకరం నారాయణ, కూరెళ్ల యాదగిరి, జిల్లా నాయకులు ఏకూరి లింగమ్మ, బి మణమ్మ, దాసరి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
9885119830
7013672656
8106654775
Chowdariguda, Venkat Sai Nagar, Phase 1

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**నల్లగొండ. మార్చి 13. (క్విక్ టుడే) :** ఎలిషాల రవి ప్రసాద్, వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024 SSC విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాం లో భాగంగా నల్గొండ జిల్లా కన్వీనర్ యామ దయాకర్, బొమ్మపాల గిరిబాబు, వై.ఆర్.పి టీం సభ్యులు కలిసి నల్గొండ పట్టణంలోని 11 హైస్కూల్స్, రామగిరి బాయ్స్ అండ్ గర్ల్స్ హై స్కూల్స్, బొట్టుగూడ హైస్కూల్, డైట్ హైస్కూల్ డీవీకే రోడ్ హైస్కూల్, జేబీఎస్ హైస్కూల్, ఆర్.పి రోడ్ గర్ల్స్ హైస్కూల్, పద్మా నగర్ హైస్కూల్, పానగల్ హైస్కూల్, మర్రిగూడ జెడ్. పి.హెచ్.ఎస్, చర్లపల్లి జెడ్. పి.హెచ్.ఎస్ కు చెందిన700 మంది విద్యార్థిని విద్యార్థులకు అందించారు.

## ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలి

### పెండింగ్ లో ఉన్న కూలి డబ్బులు వెంటనే ఇవ్వాలి : దండెంపల్లి సరోజ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మార్చి 13.(క్విక్ టుడే) :** ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు చేసిన పనికి సంబంధించిన పే స్లిప్పులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండ మండలం జి చెన్నారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీల స్థితిగతులను అధ్యయనం చేసారు .అనంతరం సంఘం సభ్యత్వాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాలని ,రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని తొలగించాలని, పనిముట్లు సరఫరా చేయాలని, ఉపాధి పని ప్రదేశంలో ప్రమాదం సంభవించితే పది లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం ఇవ్వాలని, ప్రతి ఉపాధి కూలికి జాబ్ కార్డు ఇవ్వాలని ప్రతి వారం కూలీ డబ్బులు ఇచ్చేలా సంబంధిత అధికారులు చూడాలని ఆమె డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలకు నెల రోజులు గడుస్తున్న కూలీ డబ్బులు ఇప్పటివరకు ఇవ్వలేదు. అందులో భాగంగా గత సంవత్సరానికి సంబంధించి 2023-2024 సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ కూలీ డబ్బులు మరియు వారి గ్రామంలోని డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య ఉప్పునూతల యాదయ్య, ఎం సత్తయ్య, జి శోభారాణి, యు గోవిందమ్మ, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు

### జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం యాదయ్య నియామకం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (క్విక్ టుడే):** తెలంగాణ జన సమితి పార్టీ విస్తరణ కోసం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి కోరారు. బుధవారం తెలంగాణ జన సమితిలో చేరిన మిర్యాలగూడ నియోజకవర్గం గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మునుగోడు నియోజకవర్గంకు సంబంధించి ఎం యాదయ్య ను జిల్లా ఉపాధ్యక్షులుగా తెలంగాణ జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నియామకపు ఉత్తర్వులు అందుకున్న వారు నల్గొండ జిల్లా తెలంగాణ జన సమితి విస్తరణకు, అభివృద్ధికి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీరావత్ వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కారిడార్లలో ఢిల్లీ మెట్రో విస్తరణ

### కేంద్ర కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి13:** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపినట్టు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.ఇందుకోసం కేంద్రం రూ. 8400 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ మొత్తం 8.4 కిలోమీటర్ల మేర ఈ కారిడార్‌లను నిర్మించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కారిడార్‌లలో మొత్తం 8 స్టేషన్‌లుంటాయని వివరించారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నాం. కొత్తగా రెండు మెట్రో కారిడార్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,400 కోట్లు కేటాయిస్తాం. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ 8.4 కిలోమీటర్ల మేర ఓ కారిడార్ నిర్మించనున్నాం. ఈ కారిడార్‌లో 8 స్టేషన్‌లుంటాయి. ఇక రెండో కారిడార్ ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకూ 12.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ నిర్మాణం చేపట్టనున్నాం.

# మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ పై

### వినియోగదారులకు అవగాహన కల్పించాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 ( క్విక్ టుడే ) :**

మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పిజి గ్యాస్ పొందేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్లో మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పీజీ గ్యాస్ పొందే వినియోగదారులకు ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించే విషయమై పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్ మెన్లతో సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీ గ్యాస్ పొందేందుకు వినియోగదారులు వారి పూర్తి వివరాలను అప్డేట్ చేసుకోవలసి ఉండగా, డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్డేట్ కాకపోవడం, ఈకేవైసి బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయకపోవడం వంటి కారణాలవల్ల డేటా అప్ డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల ఈ విషయంలో లబ్ధిదారులకు పూర్తిగా ఈ అంశాలపై అవగాహన కలిగే విధంగా అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వారికి అర్థమయ్యే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఎల్పీజీ గ్యాస్ డీలర్లకు సూచించారు. ఎల్పిజి గ్యాస్



డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ సిలిండర్ పై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దృష్టి సారించాలని, ఎల్పిజి గ్యాస్ డీలర్లు సైతం ఎల్పిజి గ్యాస్ డెలివరీ బాయ్స్ కు ఎక్కువ డబ్బులు వసూలు చేయవద్దని చెప్పాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా గ్యాస్ డీలర్లు స్టాక్ ను సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైతే సెలవు రోజుల్లో సైతం గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ విజయ, సివిల్ సప్లై సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆదర్శ వివాహాలను ప్రోత్సహిద్దాం..

### - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా ప్రతి నిధి. మార్చి 13 (క్విక్ టుడే) :**

కట్నాలు లేని,కానుకలు లేని,కులం లేని, వివక్షతలు లేని,సమ సమాజాన్ని నిర్మించాలి అంటే ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని,అప్పుడే అంతరాల లేనటువంటి సమాజం నెలకొల్పబడుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవనంలో కులాంతర వివాహ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మునుగోడు కి చెందిన భీం ప్రసాద్ చిట్యాల కు చెందిన జ్యోతిలకు ఆదర్శ వివాహం చేసారు . ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న ఈ జంట ఎన్ని ఆటుపోటులు ఎదురైనా మహనీయుల సాక్షిగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడాలని వారు కోరారు. ఈ దేశంలో నిత్యం రోజుకు పదుల సంఖ్యలలో కులం పేరుతో మతం పేరుతో దాడులు జరుగుతున్నాయని భౌతికంగా అంతమొందిస్తున్నారని ఇది మానుస్మృతి సృష్టించిన వివాదమేనని ఇది మానవీయ సమాజానికి మాయని మచ్చ అన్నారు. దశాబ్దాలుగా దళితుల పైన బహుజనుల పైన దాడులు అధికంగా జరిగాయని క్రైమ్ రిపోర్టే స్పష్టం చేస్తుందన్నారు.ఈ దేశ మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లాంటివారు ఈ దేశంలో



అసమానతలకు నిలయమైన కులం పోవాలని కులాంతరాలు, మత అంతరాలు, లేని సమాజం కోసమే వారు పోరాడారని వారి ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ ఆదర్శ వివాహం కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బొడ్డు కిరణ్, నల్గొండ జిల్లా ఇంచార్జ్ అంకెపాక శ్రీనివాస్,ఎం.వి.ఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య,చింత శివరామకృష్ణ,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పాలడగు ఆంజనేయులు, బొల్లు రవీందర్, మన్నె బిక్షం, చంధు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, మార్చి 13 :**

నల్లగొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంతోపాటు, నల్గొండ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ బైపాస్ రోడ్ వద్ద 55 కోట్ల రూపాయల వ్యయంతో విలీన గ్రామాలలో నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్జీ కాలేజీ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ అండ్ హైజిన్ స్ట్రీట్ ఫుడ్ కోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి అనేక పనులను చేపట్టినట్లు వెల్లడించారు. నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అన్నారు. తాగునీరు, శానిటేషన్, గ్రీనరీపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలిఅన్నారు. విలీన గ్రామాలలో 55 కోట్ల టిఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించనున్న డ్రైన్లు, సిసి రోడ్ల పనులకు నల్గొండ బైపాస్ రోడ్డులో శంకుస్థాపన చేశారు. పట్టణం తోపాటు చుట్టుపక్కల 326 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు. నల్గొండ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అన్నారు.600 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నాము అన్నారు. 6 లైన్ల ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ రహదారి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తాం అన్నారు. నల్గొండ పట్టణ ప్రజలకు తాగునీరు, వినియోగించుకునే నీటికి ఇబ్బంది లేకుండా 10లక్షల లీటర్లు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 2 వాటర్ ట్యాంక్ లను చేపట్టాం అన్నారు.20 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధి



సంస్థను నిర్మిస్తున్నాము అన్నారు. కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న హెల్త్ అండ్ హైజిన్ ఫుడ్ స్ట్రీట్ పనులకు ఎన్జీ కళాశాల వద్ద మంత్రి శంకుస్థాపన చేశారు. 2000 మందికి భోజనం అందించే ఏర్పాటు చేశారు. హరే రామ హరే కృష్ణసహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా నార్కెట్ పల్లి లో 25 వేల మంది కూలీలు, విద్యార్థులు, పని చేసుకునే వారికి రూ. 5 కే భోజనం అందించే ఏర్పాటు చేశారు. ఆరు నెలల్లో ప్రారంభానికి చర్యలు చేపడతామన్నారు. రోడ్లు, డ్రైన్ల పనుల నాణ్యత విషయంలో ఇంజనీరింగ్ అధికారులు రాజీ పడొద్దు మంత్రి ఆదేశించారు. మహాత్మాగాంధీయూనివర్సిటీలో ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు.ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాకు 12,000 మంది హాజరుకాగా, 6000 మందికి ఉద్యోగాలు ఇచ్చాము అన్నారు. మే, జాబ్ నెలలో మరో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నాం అని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెనింగ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13(క్విక్ టుడే ) :** రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అయ్యేవరకు కార్యకర్తలు రాత్రి బౌల్లో కష్టపడి పని చేయాలని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కార్యకర్తలను కోరారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెనింగ్ పోస్టర్ ఆవిష్కరించారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెలిమినేటి సురేష్ పాల్గొన్నారు. .ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికల సంబంధించి డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గురించి కష్టపడి పని చేయాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు కార్యకర్తలు రాత్రింబవులు సైనికులు



వలె పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి,బోడిగే స్వామి, మండల ,పట్టణ అధ్యక్షులు మహేష్ రెడ్డి,చిక్కుల శివ, భాస్కర్ రెడ్డి, జ్యోతి బస్,ముద్దం విజయ్,బొంబాయ్ శ్రీను,గుండ్లపల్లి యాదగిరి,కొర్వి నవీన్, మోయిన్, తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- మున్సిపల్ మిషన్ భగీరథ ట్రాన్స్కో అధికారులు కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలి**

**- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి మార్చి 13 (క్విక్ టుడే) :** ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ,ట్రాన్స్కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్ని ఎండిపోయాయని, 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు .కర్ణాటకలో సైతం తాగునీటికి తీవ్ర సమస్య ఉందని, బెంగళూరు పట్టణంలో తగు నీటి సమస్య ఉందని, కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో మున్సిపల్ అధికారులు తాగునీటితో పాటు ,శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకల్వర అన్నారు. 25 సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తాగునీటి సరఫరా విషయంలో నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఎన్ని ట్యాంకర్లు కావాలన్నా తెప్పిస్తామని, అదే సమయంలో తాగునీటిని వృధా చేయవద్దని, జాగ్రత్తగా వాడాలని, అవసరమైతే ముడి నీటిని కూడా సరఫరా చేస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చాల్సిన చోట, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవసరమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన విద్యుత్ అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు మార్చి రోజు 20 నుండి 30 నిమిషాలు తాగు నీరు వస్తున్నదని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ తాగునీటికి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేస్తామని, అయితే తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, తోటలకు,గార్డెన్ కు, ఇల్లు శుభ్రం చేసుకునెందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని,వీటికి ముడి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పై వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, ఆర్డిఓ రవికుమార్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆశాలకు లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 13 (క్విక్ టుడే) :** ఆశా వర్కర్లకు గత రెండు సంవత్సరాలుగా చేసిన లెప్రసీ సర్వే బిల్లులు వెంటనే ఇప్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు గతంలో చేసిన లెప్రసీ సర్వే రెండు సంవత్సరాల బిల్లులు వెంటనే చెల్లించాలని,ఇతర సమస్యల పరిష్కరించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ కొండలరావు కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పంపించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఆశా వర్కర్లు ప్రభుత్వం ఆదేశించినటువంటి లెప్రసీ సర్వేను అనేక కష్టనష్టాకోర్చి అత్యంత జయప్రదంగా జిల్లాలో నిర్వహించారు.కానీ వారికి ఇవ్వవలసిన లెప్రసీ సర్వే డబ్బులు గత రెండు సంవత్సరాలు పెండింగ్ లో ఉన్నాయి. మన జిల్లాలో ఇప్పటివరకు చెల్లించలేదు.అనేక జిల్లాల్లో ఈ సర్వే సంబంధించిన బిల్లులు ఎప్పుడో చెల్లించారు.మళ్లీ ఇప్పుడు సర్వే చేయమనడంతో గత డబ్బులే రాక ఆందోళనతో ఉన్న ఆశ వర్కర్లకు తీవ్రమైన ఆవేదన గురవుతున్నారు. లెప్రసీ సర్వే టైం కూడా ఉదయం 6 గంటలకే వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. మేమంతా మహిళలం ఇంటిదగ్గర పిల్లల స్కూలు అందులోను పరీక్షల టైం వారికి టిఫినీ భోజనం ఇంటి పనులు ఉన్నందున టైమింగ్ కూడా మార్చగలరని కోరారు. సర్వే కి సంబంధించిన రికార్డులు ఇతర మెటీరియల్ ను మీరే కొనుక్కొని సర్వే చేయాలని ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఆశా వర్కర్లకు ఇచ్చే పారితోషికాలే తక్కువ అవి వారి కుటుంబ అవసరాలకే సరిపోవడం లేదు అప్పులు సప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి దాపురించింది.కనుక సర్వేకు అవసరమైన రికార్డులు ఇతర మెటీరియల్ ని ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి టీ వెంకటమ్మ లు పాల్గొన్నారు.

# మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

**రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (క్విక్ టుడే) :** మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం నల్గొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు ,మెప్మా ఆర్ పి ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా మహిళా కార్మికుల సమస్యలున్నటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆదుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు పరిమితిని పెంచడం జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ పట్టణంలో తాగునీటి ఇబ్బంది రాకుండా పట్టణంలోని 15 కాలనీలకు నీటి సరఫరా జరిగే విధంగా 2 కోట్ల రూపాయలతో పెద్ద పెద్ద ట్యాంకులను నిర్మిస్తున్నామని, 6 నెలల్లో వీటిని పూర్తి చేస్తామని, నల్గొండ పట్టణంలోని ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లో మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలన్న ఉద్దేశంతో రానున్న 5 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్గొండలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు .120 మంది మహిళలకు ఉచితంగా తాను కుట్టుమిషన్లు ఇస్తున్నానని చెప్పారు. నెలకు 200 లేదా 300 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి నల్గొండ పట్టణంలో మొత్తం 5000 మందికి కుట్టు మిషన్లు ఇచ్చి ఆర్థికంగా బాగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా కార్మికులు కనిపించకుండా శ్రమ చేసే వారని ,మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు .మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం కనిపించకుండా పనిచేసే వారికి గుర్తింపు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి కింద ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, ఎల్పీజీ సౌకర్యం వంటివి ప్రవేశపెట్టడం జరిగిందని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ డిఆర్ఓ డి రాజ్యలక్ష్మి, నల్గొండ ఆర్డీవో రవికుమార్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మహిళా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వంగూరి రాఖి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13. (క్విక్ టుడే) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారి సమక్షంలో వంగూరు రాఖి బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణం లోని స్థానిక సాగర్ రోడ్డు నుండి బీజేపీ ఆఫీస్ వరకు వారి బైక్ ర్యాలీ నిర్వహించారు , అనంతరం బీజేపీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అధిష్టానం నాలాంటి యువకుడికి అవకాశం కల్పించడం చాలా సంతోషకరం అన్నారు . నామీద ఏంతో నమ్మకం తో నాకు అప్పాజెప్పిన బాధ్యతను సక్రమంగా వినియోగించి జిల్లా అంతట పార్టీ విస్తరణకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర నాయకుల జిల్లా నాయకుల యొక్క సలహ సూచనలుతో రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాస్థాయి నుండి బూత్ స్థాయి వరకు బీజేపీ పార్టీ తో పాటు యువమోర్చ కమిటీ లను వేసి బీజేపీ విస్తీర్ణ చేస్తానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు, తోటి కార్యకర్తలకు అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక మునికుమార్, బి జె వై ఎం రాష్ట్ర నాయకులు భవాన రుషి, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, బోగరి అనిల్, ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాలాజీ, పెండ్యాల ప్రదీప్ ,ఒలికి హరీష్, ఏపూరి దయాకర్, ఓట్టికోటి దుర్గ, రామకృష్ణ, రవి, రాఘవ, సునీల్ నాయక్, ఒలికి వెంకట్, శ్రీహరి, గోపి, లింగరాజు, రవీందర్, నేరెళ్ల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ గా పన్నాల శ్రీనివాస్ రెడ్డి

**మేడిపల్లి వీరాంజనేయ స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం : ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి**





**మేడిపల్లి, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్గౌడ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని నూతన కమిటీ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయ అధికారులు నూతన ఆలయ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలను అందించారు. శ్రీ వీరాంజనేయ స్వామి నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా పన్నాల శ్రీనివాస్ రెడ్డి, నూతన డైరెక్టర్లుగా నారోజు జంగాచారి, లోడే పవన్ కుమార్ గౌడ్, బార్ల నాగరాజు, ఎర్ర ఐలేష్ యాదవ్, కొల్తూరి కుమార్, ముదిగొండ మహేశ్వరి నియామక పత్రాలు అందుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేవుని సేవ చేసే అదృష్టం కలిగిన నూతన సభ్యులు అదృష్టవంతులని, ఆలయాన్ని అన్ని సౌకర్యాలతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శక్తివంచన లేకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీలకతీతంగా కార్పొరేషన్ పరిధిలోని నాయకులు, భక్తుల సహాయ సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. అదేవిధంగా నూతన కమిటీని ఎన్నిక చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీలో ప్రమాణ స్వీకారం చేసిన నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వెంకటరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం**



**నలగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (క్విక్ టుడే) :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్య వైశ్యులు బుధవారం స్థానిక ఎన్జీ కళాశాల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసారు. ఆర్యవైశ్య నాయకులు నాంపల్లి భాగ్య, యామ మురళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు వెంటనే నిధులు విడుదల చేసి పాలకవర్గాన్ని నియమించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య లు కార్పొరేషన్ కోసం ఎన్నో పోరాటాలు ఆందోళనలు చేశారని చివరకు రేవంత్ ప్రభుత్వం కార్పొరేషన్ ప్రకటించడం వలన పేద మధ్య తరగతి ఆర్యవైశ్య ప్రజలకు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు కొంత మేలు జరుగుతుందని ఆర్థికంగా ఆసరా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నాంపల్లి నరసింహ, అర్థం శీను, బండారు వెంకటేశ్వర్లు, వందనపు వేణు, రేపాల భద్రాద్రి రాములు, పోరుగంటి పరమేశ .కాసం శేఖర్. తాళ్లపల్లి రాము. నూనె కిషోర్. కోటగిరి రామకృష్ణ. వనం గోపికృష్ణ. నేల%శీ%టి సుజాత. మిర్యాల రాధా .నవనీత. వెంకటయ్య. ఓం ప్రసాద్. బూరుగు లక్ష్మి నారాయణ. తో పాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జూకురి రమేష్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (క్విక్ టుడే) :** రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి మేరకు.. నల్గొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా జుకురీ రమేష్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా వైస్ ఛైర్మన్ జులకంటి వెంకట్ రెడ్డి తో పాటు 14 మంది నామినేటెడ్ మెంబర్ల ను నియమిస్తూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ జీ.ఓ.ఆర్టీ నెం: 332 ను విడుదల చేసింది. ఈ సందర్భంగా.. కొత్తగా నియమించిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లకు, మెంబర్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# సెల్‌ఫోన్లు తీసుకెళ్తే సస్పెన్షనే..!!

## - ఈ నెల 18 నుంచి పదో తరగతి పరీక్షలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (క్విక్ టుడే) :** పదో తరగతి పరీక్షల నేపథ్యంలో సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ సమయంలో పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను ఆరుబయటే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. నిరుడు పదో తరగతి ప్రశ్నపత్రాలు వాట్సాప్‌లలో ప్రత్యక్షంకావడం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఎస్సెస్సీ బోర్డు ఈ నిర్ణయం తీసుకొన్నది.

ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షలకు 5.08లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే -23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్‌చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నది.

## ఎడవల్లి కృష్ణను పార్టీలోకి ఆహ్వానించి

# సముచిత స్థానం కల్పించాలి

## గద్దల రమేష్ పాల్వంచ మాజీ సర్పంచ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**



కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్వంచ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, బలోపేతానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ మాత్రమే అని అన్నారు. యాభై వేల సభ్యత్వాలు చేయించి రూ.10 లక్షలు పోగుచేసి కట్టింది, ఏఐసిసి, పిసిసి తెలిపిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తన భుజాన వేసుకొని విజయవంతం చేయించింది కూడా ఎడవల్లి కృష్ణ నే అని అన్నారు. పార్టీ జెండాను 10 సంవత్సరాలుగా భుజాన పై మోసిన ఎడవల్లి కృష్ణ కు టికెట్ విషయంలో మనస్థాపం చెంది వేరే పార్టీలోకి వెళ్లారు, వెళ్లిన కూడా ప్రతిరోజు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ గురించే మాట్లాడే వారని అన్నారు. పార్టీలో ఇన్ని సంవత్సరాలు పనిచేసే చిన్న విషయంలో తప్పు చేశాననే బాధను ఎప్పుడు కార్యకర్తలతో చర్చించుకునే వారని అన్నారు. కాంగ్రెస్ అంటే అతనికి ప్రాణం అన్న నినాదానికి ఇదే నిదర్శనం, వరంగల్ డిక్లరేషన్ లో నియోజకవర్గం నుండి నాలుగు వేల మందిని ఇక్కడి నుంచి తరలించారని, అలాగే రాహుల్ గాంధీ జోడో యాత్రలో సుమారు రెండు వేల మంది అనుచరులు, కార్యకర్తలు ప్రజలతో యాత్రలో పాల్గొన్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి బాధలను సమస్యలను వింటూ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించారన్నారు. పార్టీ కోసం కూడా కోట్ల రూపాయలు ధారపోసి పదవి బాధ్యతలు చేపట్టలేదన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ అంటే తన ప్రాణంగా భావించే ఎడవల్లి కృష్ణను ఇప్పటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా కూడా గుర్తించ కపోవడంతోకొత్తగూడెం నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితి తెగిపోయిన గాలి పటంలా తయారయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎడవల్లి కృష్ణను గుర్తించి పార్టీలోకి ఆహ్వానించి ఒక సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గం పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, దస్తగిరి జిల్లా మైనార్టీ నాయకులు కట్ట సోమయ్య ఓ బి సి అధ్యక్షులు, చారి ఓ బి సి టౌన్ అధ్యక్షులు, గుండా శ్రీను, మండల కార్యదర్శి, సాంబయ్య బీసీ సెల్ కార్యదర్శి, రాము నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు, పెంకి శ్రీను టౌన్ ఎస్సీ సెల్, శ్రీను రూరల్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పిల్లలు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, జిల్లా కలెక్టర్ గా పాత్రలు పోషించి అందులో లీనమైపోయారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను వారి వారి హోదాల తగ్గట్టుగా తయారు చేసుకుని పాఠశాలకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు, ఈ సందర్భంగా కలెక్టర్ బందెల వర్షిత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆర్ మణికంఠ మండల విద్యాధికారిగా గౌరీ ప్రియ జిల్లా విద్యాధికారిగా ఎస్ సంజన పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏ శ్రీనివాసరెడ్డి పి రాములు జి శ్రీధర్ జె రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు

# ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి

## ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** అర్హులైన సింగరేణి కాంట్రక్ట్ కార్మికులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు (ప్రజా భవన్)లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సొంత ఇల్లు అనేది ఒక కలగానే మిగిలిపోయిందని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో నైనా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు, అదేవిధంగా తమ అభ్యర్థన మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయ్యేలా చూడాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా మణుగూరులో జరిగిన ప్రజా దీవెన సభలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పూల మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఉప్పల శివరామకృష్ణ, ఎం టైసన్, కే నాగరాజు, ప్రదీప్, డి వెంకన్న ఎం వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# టీఎస్ జెన్‌కో ఐపి క్రికెట్ టోర్నమెంట్లో తృతీయ స్థానం గెలిచిన బి టి పి ఎస్ కార్మికులు

## క్రీడాకారులను అభినందించిన బిటిపిఎస్.. సీఈవో బీ. బిచ్చన్న

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**

గత ఐదు రోజులుగా కే టి పి పి (కాకతీయ థర్మల్ పవర్ (ప్రాజెక్టు) - చెల్పూర్ లో జరిగిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు క్రికెట్ టోర్నమెంట్ లో మణుగూరు కు చెందిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ క్రీడా కారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి తృతీయ స్థానం కూలర్స్ బహుమతుల ను పొందారు. ఈ సందర్భంగా బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ బి బిచ్చన్న గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే క్రీడాకారులను బి టి పి ఎస్ సిఇ డబ్ల్యూఓ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిచ్చన్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థ క్రీడాకారులను ఎప్పటికి ప్రోత్సహిస్తూ ఉంటుందని, క్రీడలను, క్రీడారంగాన్ని, సాంస్కృతిక రంగాన్ని సమానంగా చూస్తూ కార్మికుల ప్రాథమిక అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సంస్థ పనిచేస్తుందని తెలిపారు. అలాగే కార్మికులు కూడా సంస్థ అభివృద్ధికి కష్టపడి పనిచేసి దేశంలోకెల్ల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపే దిశగా పాటుపడాలని కోరారు. సంస్థ అభివృద్ధి మన అభివృద్ధి అని కార్మికులు క్రమశిక్షణ, అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కత్తి నరసింహారావు, అకౌంటెంట్ బాబురావు, డి ఇ లు సత్యనారాయాణ, మోకళ్ళి కృష్ణ, జట్టు సభ్యులు ఉదయ్ కిరణ్ ,అశోక్ రెడ్డి ,. రమేష్, గోపాలకృష్ణ, ప్రేమ్, సంపత్, తిరుపతి, ప్రవీణ్, భరత్, నవీన్, రవి, మేనేజర్ . నాగేశ్వరరావు,. సత్యనారాయణ, రాజుబాబు, రాయ్ సాబ్, గని, సురేష్ ,సతిష్ రెడ్డి, మహేష్, లు పాల్గొన్నారు.



## పవిత్ర రంజాన్ మాసంలో

# హెూటళ్లు, దుకాణాలు 24 గంటలపాటు తెరిచి ఉండేలా అనుమతించాలి

## నల్లగొండ ఎస్పీ చందనాదీప్తికి డాక్టర్ ఎ.ఎ.ఖాన్ మెంబర్ శాంతి కమిటీ విజ్ఞప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 13 (క్విక్ టుడే) :** డాక్టర్ ఎ.ఎ.ఖాన్ మెంబర్ శాంతి కమిటీ నేతృత్వంలోని పీస్ కమిటీ సభ్యులు, ప్రజా నాయకుల ప్రతినిధి బృందం నల్గొండ పోలీసు సూపరింటెండెంట్ చందన దీప్తికి కొత్తగా చేరిన ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. రంజాన్ మాసం సందర్భంగా దుకాణాలు, హెూటళ్లు, ఫుట్ పాత్ చిన్న వ్యాపారాలను 24 గంటల పాటు తెరవడానికి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాచిలర్స్ విద్యార్థులు, ఉద్యోగులు తెల్లవారుజామున సహేరీ, ఇఫ్తార్ సమయంలో తినడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ పరిస్థితుల దృష్ట్యా తెల్లవారుజాము వరకు హెూటళ్లను తెరిచేందుకు అనుమతిస్తే సౌకర్యంగా ఉంటుంది. ఈ చిన్న పేద పారిశ్రామికవేత్తలు, దుకాణాలు, హెూటల్ యజమానులు మున్సిపాలిటీ, పోలీసులచే వేధించబడకూడదు. ప్రతినిధి బృందంలో నేషనల్ షరీఫ్, ఇస్మాయిల్ ఖాన్ ఇంజనీర్ జునైద్ హష్మీ ఉన్నారు. ఈ రంజాన్ మాసంలో హెూటళ్లు, అన్ని రకాల దుకాణాలు 24 గంటలపాటు తెరిచి ఉండేలా అనుమతించాలని కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ చందన దీప్తి స్పందిస్తూ, పవిత్ర రంజాన్ మాసంలో 24 గంటల పాటు హైదరాబాద్‌లో షాపులు, హెూటళ్లు తెరిచేందుకు అనుమతిస్తే, నల్లగొండలో అనుమతిస్తామని శాంతి కమిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు ఎస్పీ చందన దీప్తికి డా.ఎ.ఎ.ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.



### 16న జాతీయ లోక్ అదాలత్ ను

# సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ ఆవరణలో ఈ నెల 16 వ తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజీ చేసుకోవచ్చని అన్నారు. ఉదాహరణకు.యాక్సిడెంట్, సివిల్, చీటింగ్, చిట్ ఫండ్, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న మొదలగు కేసులు, ఈ లోక్ ఆదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే విధంగా అవకాశాన్ని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముద్రగడ వైసీపీ చేరికలో ట్విస్ట్..

## రేపటి ప్రోగ్రాం వాయిదా!



**హైదరాబాద్ :**కాపు నేత ముద్రగడ పద్మనాభం వైసీపీ చేరిక వాయిదా పడింది. మార్చి 14వ తేదీన కిర్లంపూడి నుంచి తాడేపల్లికి వెళ్లి ఏపీ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరతానని ముద్రగడ ఇటీవల ప్రకటించారు. కానీ పలు భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమాన్ని ముద్రగడ వాయిదా వేసుకున్నారు. కిర్లంపూడి నుంచి తాడేపల్లికి కార్లలో ర్యాలీగా వెళ్లాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కాపు సోదరులకు ముద్రగడ ఓ లేఖ రాశారు.తాను వైసీపీలో చేరతానని ప్రకటించిన తర్వాత.. ఊహించిన దానికంటే కూడా భారీ స్థాయిలో స్పందన వచ్చిందని ముద్రగడ లేఖలో తెలిపారు.

అయితే సెక్యూరిటీ ఇబ్బంది వల్ల ఎక్కువ మంది వస్తే కూర్చోవడానికే కాదు.. కనీసం నిలడడానికి కూడా స్థలం సరిపోదని.. అలాగే వచ్చిన ప్రతి ఒక్కరినీ చెక్ చేయడం చాలా ఇబ్బందని చెప్పడంతో తాడేపల్లికి ర్యాలీగా వెళ్లాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15 లేదా 16వ తేదీన ఒక్కడినే వెళ్లి సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరతానని వెల్లడించారు. అందర్నీ నిరుత్సాహపరిచినందుకు క్షమించాలని అభిమానులను కోరారు. మీ అందరి ఆశీస్సులు తప్పకుండా అందించాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# సూర్యాపేట ఎస్‌బీఐలో ఘరానా మోసం..

## కస్టమర్లకు తెలియకుండా రూ. 10 కోట్లు కాజేసిన మేనేజర్




**హైదరాబాద్ :**హైదరాబాద్‌లోని రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సైదులు మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గతంలో రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేసిన సైదులు.. నకిలీ పత్రాలు సృష్టించి ఖాతాదారులకు తెలియకుండా 2.80 కోట్లను కాజేశాడు. ఈ కేసు విచారణ జరుపుతున్న పోలీసులకు.. మరో షాకింగ్ విషయం తెలిసింది. సూర్యాపేట ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పనిచేసినప్పుడు కూడా ఇదే తరహా మోసానికి పాల్పడి సుమారు రూ.10 కోట్లు కొట్టేసినట్లు బయటపడింది. ఈ విషయం తెలియడంతో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు.అసలేం జరిగిందంటే..గతంలో షేక్ సైదులు హైదరాబాద్‌లోని రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో గంగ మల్లయ్య అనే మరో బ్యాంక్ ఉద్యోగి సహాయంతో ఖాతాదారులకు తెలియకుండా వాళ్ల డాక్యుమెంట్లు తీసుకుని లోన్‌లు అప్లై చేశాడు. 19 మంది పేరిట నకిలీ పత్రాలు సృష్టించి దాదాపు రూ.2.80 కోట్లను కాజేశాడు. అయితే రామంతపూర్ బ్రాంచ్ నుంచి సైదులు ట్రాన్స్‌ఫర్ అయ్యి కొత్త మేనేజర్ రావడంతో వీళు చేసిన మోసం బయటపడింది. దీంతో సైదులుపై కొత్త మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలియడంతో భార్య, కొడుకుతో కలిసి మేనేజర్ సైదులు పరారయ్యాడు. వీరికోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. గతంలో కూడా ఇలాంటి మోసాలు చేశారా? అనే కోణంలోనూ విచారణ జరిపారు. ఈ క్రమంలోనే సూర్యాపేటలోనూ ఇదే తరహా మోసం చేసి రూ. 10 కోట్లు కొట్టేసినట్లు తెలిసింది.

# నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఫుడ్ థీమ్డ్ పెయింటింగ్



**హైదరాబాద్ :**నగరాలు, వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కుడ్య చిత్రాలు, ఆర్ట్ వర్క్‌ పలువురిని ఆకట్టుకుంటాయి. తాజాగా తమిళనాడులో సింగపూర్‌కు చెందిన ఆర్టిస్ట్ కుడ్య చిత్రాలు సోషల్ మీడియా యూజర్ల దృష్టిని ఆకర్షించాయి. విజువల్ ఆర్టిస్ట్ ఇప్ యూ చోంగ్ ఉక్కడంలో స్థానిక తమిళనాడు ఆహార పదార్ధాలతో కూడిన నాలుగు అంతస్తులపై భారీ కుడ్య చిత్రం అమర్చాడు. రండి..కలిసి తిందాం అని టైటిల్ ఇచ్చారు.ఈ పెయింట్ కోసం చోంగ్ గత నెలలో 9 రోజుల పాటు కష్టపడ్డాడు. తన డిజైన్‌లకు స్ఫూర్తి ఎలా రేకెత్తిందనే వివరాలను అతడు వెల్లడించాడు.

అరటి ఆకులో ప్రజలు స్థానిక వంటకాలను ఆరగించడం ఈ వీడియోలో కనిపిస్తుంది. రోడ్డు పక్కన స్టాల్ వద్ద ఓ వ్యక్తి తాజా, క్రిస్పీ దోశలను తయారుచేయడం కూడా వీడియోలో చూడొచ్చు. కుడ్య చిత్రం ఫొటోలు, ఆర్టిస్ట్ పనిలో ఉండగా బిహైండ్ ద సీన్స్ షాట్స్ కూడా ఈ వీడియోలో కనిపిస్తాయి. స్థానికుల కోసం ఇక్కడి సంస్కృతి, ఫుడ్ కల్చర్‌పై తాను మనసు పెట్టి కుడ్య చిత్రాన్ని ఆవిష్కరించానని క్యాప్షన్‌లో రాసుకొచ్చాడు. కుడ్య చిత్రంలో ఓ వ్యక్తి గ్లాస్‌లో వేడి వేడి ఫిల్టర్ కాఫీ పోస్తుండటం కనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్లో అరటి ఆకులో ఇడ్లీ, ఊతప్పం, మేదు వడ, పొడి మసాలా ఇతర స్థానిక ఆహార పదార్ధాలు చూడొచ్చు.

ఇదే ఆకులో మరోవైపు క్రిస్పీ దోశ, వైట్, రెడ్ చట్నీ ఉంటాయి. కుడ్య చిత్రం కింది భాగంలో వీధి వ్యాపారి అటుగా వెళుతుండటం కనిపిస్తుంది. అతడి క్రియేటివిటీని పలువురు ఇన్‌స్టాగ్రాం యూజర్లు ప్రశంసించారు. సో బ్యూటిఫుల్ అని ఓ యూజర్ కామెంట్ చేయగా, నోరూరించేలా ఉందని, అద్భుతమని మరికొందరు యూజర్లు రాసుకొచ్చారు. శ్రామికుల ప్రేమ ఫలితమని మరో యూజర్ కామెంట్ చేశారు. మీరు ప్రపంచమంతా తిరిగి వారి వీధుల్లో మీ అద్భుతమైన పెయింటింగ్స్ షేర్ చేస్తుంటారని భావిస్తున్నానని మరొక యూజర్ కామెంట్ చేశారు.

# పెళ్లి వీడియో తీశాడు.. వరుడి సోదరితో పారిపోయాడు



**పాట్నా:** ఒక వీడియోగ్రాఫర్ పెళ్లిలో వీడియోలు తీశాడు. ఆ తర్వాత వరుడి సోదరితో కలిసి పారిపోయాడు. ఆమె తండ్రి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశాడు. వీడియోగ్రాఫర్, అతడితో వెళ్లిన మహిళ కోసం వెతుకుతున్నారు. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చందవారా ఘాట్ దామోదర్‌పూర్ ప్రాంతంలో ఒక వ్యక్తి పెళ్లి జరిగింది. వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఆ వివాహం వీడియో తీశాడు. ఈ క్రమంలో వరుడి సోదరితో చనువు పెంచుకున్నాడు. పెళ్లి తర్వాత వారిద్దరూ కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు.కాగా, ఆ మహిళ తండ్రి లక్ష్మణ్ రాయ్‌కు ఆమె భర్త ఫోన్ చేసి ఈ విషయం చెప్పాడు. దీంతో మహిళ తండ్రి వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఇంటికి వెళ్లి ఆరా తీశాడు.

తనకు ఏమీ తెలియదని వీడియోగ్రాఫర్ తండ్రి చెప్పాడు. అయితే గోలు కుమార్ ఒక మహిళను గ్రామానికి తీసుకువచ్చాడని, ఆ తర్వాత వారిద్దరూ కలిసి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు.మరోవైపు మహిళ తండ్రి లక్ష్మణ్ రాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మార్చి 4న మార్కెట్‌కు వెళ్లిన తన కుమార్తె అదృశ్యమైందని తెలిపాడు. వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఆమెను కిడ్నాప్ చేశాడని ఆరోపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీడియోగ్రాఫర్, అతడితో వెళ్లిన మహిళ కోసం వెతుకుతున్నారు.

# ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

## పేరిట నకిలీ ఫేస్‌బుక్ ఖాతా..

### పోలీసులకు ఫిర్యాదు

**అమరావతి :** సైబర్ నేరగాళ్లు ఆకాశమే హద్దుగా రెచ్చి పోతున్నారు. సాధారణ ప్రజల నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకు వారి వారి పేరిట నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు వసూలు చేస్తున్నారు. తాజాగా ఏపీకి చెందిన ఓ ఉన్నతాధికారి



ఖాతాను తయారు చేయడంతో స్పందించిన అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఏపీఎస్‌ఆర్టీసీ చెందిన మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు పేరిట నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను సైబర్ నేరగాళ్లు ఓపెన్ చేశారు . పోలీస్ యూనిఫాంలో ఉన్న ఫొటోతో ఖాతా తెరిచిన విషయాన్ని తెలుసుకున్న ఆర్టీసీ ఎండీ వెంటనే విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌కు భారీ షాక్

## : బీజేపీలో చేరిన మాజీ మంత్రి



**హైదరాబాద్ :**లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు బుధవారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పద్మాకర్ వల్వి బీజేపీలో చేరారు. మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ భవన్‌కులే, పార్టీ నేత అశోక్ చవాన్ సమక్షంలో పద్మాకర్ బీజేపీలో చేరారు.గతంలో పద్మాకర్ వల్వి షహద నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర మహారాష్ట్రలో కొన సాగుతున్న క్రమంలో పద్మాకర్ రాజీనామా ఆ పార్టీలో ప్రకంపనలు రేపింది. మిలింద్ దియో రా, అశోక్ చవాన్‌ల తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన మూడో ప్రముఖ నేత పద్మాకర్ కావడం గమనార్హం.

## 2 కోట్ల మంది శరణార్ధులకు ఇండ్లు ఎలా సమకూరుస్తారు..: బీజేపీని నిలదీసిన ఆప్ నేత అతిషి



**హైదరాబాద్ :**పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిషి కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన శరణార్ధులు తలదా చుకునేందుకు రెండు కోట్ల ఇండ్లను బీజేపీ సమకూరుస్తుందా అని ఆమె ప్రశ్నించారు. వారికిచ్చేందుకు బీజేపీ వద్ద కోటిన్నర నుంచి రెండు కోట్ల ఇండ్లు ఏమైనా ఉన్నాయా అని ఆమె నిలదీశారు.పేద నిర్వాసితులు ఉండేందుకు అవసరమైన స్థలం లేకపోవడంతో వారంతా ముంబై, ఢిల్లీ, కోల్‌కతాల్లోని మురికివాడల్లో బతుకు వెళ్లదీయాల్సిన పరిస్ధితి నెలకొందని అతిషి ఆందోళన వ్యక్తం చేశారు. శరణార్ధులకు ఉద్యోగాలు రాకుంటే వారు దోపిడీలు, దొంగతనాలకు పాల్పడితే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని అన్నారు.బీజేపీ ఓటు బ్యాంక్ రాజకీయాలను అనుసరిస్తోందని ఆమె మండి పడ్డారు. చరిత్ర చూస్తే ఏ దేశం కూడా ఇతర దేశస్థులకు తలుపులు తెరిచిన ఉదంతం కనిపిం చదని చెప్పారు. భారత్‌లో మాత్రం ఇలా జరుగుతోందని, వారిని భారత పౌరులుగా మా ర్చాలని బీజేపీ కోరుకుంటోందని, ఆ కోటిన్నర, రెండు కోట్ల మందిని తమ ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకే ఇదంతా చేస్తున్నారా అని ఢిల్లీ మంత్రి కాషాయ పార్టీని ప్రశ్నించారు.

## ఏపీలో అభ్యర్ధుల జాబితాను ప్రకటిస్తున్న పార్టీలు.. 16న వైసీపీ తుది జాబితా



**అమరావతి :** ఏపీలో అధికార వైసీపీ పారీ అసెంబ్లీ అభ్యర్ధుల తుది జాబితాను విడుదల చేసేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది. ఈనెల 16న ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభ్యర్ధుల జాబితాను విడుదల చేయనున్నారు. అందరికంటే ముందుగానే జాబితాను సిద్ధం చేసుకున్న జగన్ వాటిని ప్రకటించడంలో జాప్యం చేస్తూ వస్తున్నారు.గత రెండు నెలల ముందు నుంచే సర్వే రిపోర్టు ల ఆధారంగా 50కిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో అభ్యర్ధులను మార్చి ఇతరులకు సమన్వయ బాధ్యతలు అప్పగించి వారికే ఈసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లల్లో 151 స్థానాలను గెలుచుకోగా 25 ఎంపీ స్థానాల్లో 22 ఎంపీ స్థానాలు వైసీపీ,

3 స్థానాల్లో టీడీపీ గెలు చుకుంది.ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, కూటమి పార్టీ జనసేనలకు చెందిన అభ్యర్ధుల తొలి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. టీడీపీ మరో ముందడుగు వేసి ఈనెల 14న రెండో జాబితాను విడుదల చేయనున్నారు. ఈ జాబితాలో కొన్ని పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే టీడీపీ అభ్యర్ధుల పేర్లను ప్రకటిస్తామని చంద్రబాబు నాయుడు బుధవారం వెల్లడించారు.

## విషం తాగి మూడు నెలల చిన్నారికి పాలిచ్చిన తల్లి.. ఏపీలో విషాదం



**హైదరాబాద్ :**ఓ తల్లి తీసుకున్న నిర్ణయం మూడు నెలల చిన్నారిని బలితీసుకుంది. ఆత్మహత్య చేసుకు ందామని భావించి విషం తాగిన ఓ మహిళ.. ఏడుస్తున్న బిడ్డకు పాలివ్వ డంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ హృదయ విదారక ఘటన ఏపీలోని నంద్యాల జిల్లాలో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. సిరివెళ్ల మండలం ఎర్రగుంట్లకు చెందిన ఇందుమతి(26) కుటుంబ కలహాలతో విసిగిపోయిన ఓ మహిళ తనువు చాలించాలని భావించింది. ఈ క్రమంలో ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకుని.. బుధవారం ఉదయం విషం (కల్లాపి పౌడర్) తాగింది. ఇంతలోనే తన మూడు నెలల చిన్నారి గుక్కబెట్టి ఏడుస్తూ కనిపించింది. దీంతో తల్లి మనసు ఆపుకోలేక ఆ చిన్నారికి పాలుపట్టింది. అప్పటికే విషం ఇందుమతి శరీరం మొత్తం పాకడంతో.. పాల ద్వారా చిన్నారి శరీరంలోకి కూడా విషం ఎక్కింది. దీంతో తల్లీబిడ్డలు ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. అయితే కొంతకాలంగా ఇందుమతి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెళ్లి వేడుకల్లో 30 తులాల బంగారం అపహరణ.. విచారణ చేపట్టిన పోలీసులు



**జోగులాంబ గద్వాల :** పెళ్లి వేడుకల్లో 30 తులాలు బంగారం ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. గద్వాల మండలం బీరెల్లి గ్రామానికి చెందిన కృష్ణ వర్ధన్ రెడ్డి గద్వాలలో నివాసం ఉంటున్నాడు. వారి సోదరుడు కుమారుని పెళ్లి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హెవెంటాలో నిర్వహించారు.రాత్రి ఫంక్షన్ అయినా అనంతరం కుటుంబ సభ్యులతో ఫంక్షన్ హాల్ లోనే నిద్రించారు.

# ఆగని ఎర్ర సంక్షోభం ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది


**న్యూఢిల్లీ :** ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది. నౌకలపై దాడులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పరిస్థితుల్ని చూస్తే ఇప్పుడప్పుడే ఆగేలా కనిపించడం లేదు. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ సముద్ర జలాలపై వాణిజ్యం తీవ్రంగానే ప్రభావితం కావచ్చున్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) తాజా నివేదిక ప్రకారం ఎర్ర సముద్రంలో నెలకొన్న ఇబ్బందికర పరిణామాలతో షిప్పింగ్ ఖర్చులు 40-60 శాతం పెరుగుతున్నాయి. సరకు రవాణా ఆలస్యం.. బీమా ప్రీమియం వ్యయాన్ని 15-20 శాతం పెంచుతున్నది. ఫలితంగా ఆయా సంస్థల లాభాలను తగ్గిస్తుండగా, ఎగుమతులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్ 19న యెమన్ తీర సమీపంలో సరకు రవాణా నౌకలపై హౌతీలు దాడులు చేయడంతో ఈ సంక్షోభం మొదలైన విషయం తెలిసిందే.ఈ ఖండాలపై దెబ్బఎర్ర సముద్ర పరిణామాలు ఆసియా, ఆఫ్రికా, యూరప్ దేశాల్లోని పరిశ్రమలకు మింగుడుపడకుండా ఉన్నాయి. ముఖ్యంగా భారత వాణిజ్యంపై తీవ్ర ప్రభావమే పడుతున్నదని జీటీఆర్ఐ చెప్తున్నది. మిడిల్ఈస్ట్, ఆఫ్రికా, యూరప్ దేశాలతో భారత వ్యాపార సంబంధాలు ఇబ్బందుల్లో పడుతున్నాయని పేర్కొన్నది. ముడిచమురు, ఎల్ఎన్జీ దిగుమతులకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపైనే భారత్ ఎక్కువగా ఆధారపడుతున్నది. ఇక గత ఆర్థిక సంవత్సరం (2022-23) 105 బిలియన్ డాలర్ల విలువైన ముడిచమురు దిగుమతులు (మొత్తం భారతీయవార్షిక ముడిచమురు దిగుమతుల్లో దాదాపు 65 శాతం) ఇరాక్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి సూయెజ్ జలసంధి ద్వారానే భారత్‌కు వచ్చాయి. అలాగే ఆయా దేశాలకు ఈ జలసంధుల గుండానే సరకు రవాణా భారత్ నుంచి జరుగుతున్నది. యూరప్, ఉత్తర అమెరికాతో వ్యాపార వాణిజ్యంలో సుమారు 50 శాతం దిగుమతులు, 60 శాతం ఎగుమతులు (113 బిలియన్ డాలర్ల విలువైనవి) ఈ మార్గం ద్వారానే జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి ఇబ్బందులు భారత్‌కు ఆర్థికంగా, భద్రతాపరంగా కూడా కొత్త చిక్కుల్నే తెచ్చిపెడుతున్నాయని జీటీఆర్ఐ విశ్లేషిస్తున్నది.సరకు రవాణాపై ప్రభావంరెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చున్న అంచనాలున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈసారి 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చుని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి. అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తు చేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది.భారత్‌కు నష్టమేమిటి?హౌతీ తిరుగుబాటుదారుల దుశ్చర్యతో హిందూ మహాసముద్రంలో భాగమైన అరేబియా సముద్రం ద్వారా భారత్ నుంచి ఐరోపా, అమెరికా ఈస్ట్ కోస్ట్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు జరిగే వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. మెడిటరేనియన్ సముద్ర తీరంలోని ఆయా దేశాలకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధి ద్వారా ఎర్ర సముద్రం మీదుగా సూయెజ్ జలసంధి నుంచే భారతీయ ఎగుమతులు చేరుతున్నాయి. అలాంటిది బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు జరుగుతుండటంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో ఈ రూట్‌కు ప్రత్యామ్నాయం.. కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి వెళ్లడమే. ఇలా వెళ్తే 6వేల కిలోమీటర్ల దూరం పెరుగుతుంది. అదనంగా 10 రోజులు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకు మరో 10 లక్షల డాలర్లదాకా ఇంధన ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో బీమా వ్యయం కూడా భారంగానే తయారవుతుంది. ఇక ఇదే మార్గం గుండా భారత్‌కు ముడి చమురు దిగుమతులూ జరుగుతున్నాయి. దీంతో ఇప్పటికే విజృంభించిన ద్రవ్యోల్బణం దేశంలో ఇంకా పెరుగుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి.అసలేం జరుగుతోంది?గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ తిరుగుబాటుదారులు విరుచుకుపడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతున్నది. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే దారే ఈ ఎర్ర సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్-మండేబ్ జలసంధి. 30 కిలోమీటర్ల వెడల్పుండే ఈ బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని రీతిలో హెలీక్యాప్టర్ నుంచి ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్-లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. మరికొన్ని సంస్థలు తమ కంటైనర్ల ధరల్ని బాగా పెంచి నడిపించే ధైర్యం చేస్తున్నాయి. ఈ పరిణామం యావత్తు ఆసియా-ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తున్నదిప్పుడు. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్ లక్ష్యంగా చేసుకున్నారు. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు.ఎర్ర సముద్రంలో ఏర్పడ్డ పరిస్థితులు ఆయా ఉత్పత్తుల కొరతకు దారితీస్తున్నాయి. దీంతో కంపెనీల లాభాలు పడిపోతున్నాయి. టెక్స్‌టైల్, తోలు పరిశ్రమలకూ సంక్షోభం సెగ తగులుతున్నది. భారతీయ దిగుమతులపైనేగాక, ఎగుమతులపైనా ప్రభావం పడుతున్నది. అయితే ఆటో రంగ సంస్థలు వివిధ రకాల రవాణా మార్గాలను ఎంచుకొంటూ కొంతమేర సమస్యల్ని అధిగమిస్తున్నాయి. -అజయ్ శ్రీవాత్సవ్,జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు



# ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశం..

## మంత్రిత్వశాఖకు అధిర్ రంజన్ చౌదరి లేఖ..!

**న్యూఢిల్లీ :**త్వరలో ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లు నియామకమయ్యే అవకాశం ఉన్నది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం జరుగనున్నది. కమిషనర్ల నియామకం తర్వాత సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికలకు నోటిఫికేషన్ మరో ఐదారు రోజులు పడుతుందని పేర్కొన్నాయి. సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదర్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల బయోడేటాతో వివరాలను పంపాలని మంత్రిత్వ శాఖను కోరారు.ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల సమాచారాన్ని శాసనసభ శాఖ కార్యదర్శి రాజీవ్ మణికి రాసిన లేఖలో కాంగ్రెస్ నేత కోరారు. ఈసీల నియామకానికి సీవీసీ, సమాచార కమిషనర్లతో సహా ఇతర ఉన్నతాధికారుల నియామకానికి సంబంధించి విధానాన్ని అనుసరించాలని న్యాయమంత్రిత్వ శాఖ



అధికారులను సూచించారు. సీఐసీ, సీవీసీ ఎంపికకు ప్రధాని నేతృత్వంలోని కమిటీలో ప్రతిపక్ష నేత సైతం సభ్యుడిగా ఉంటారు. ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు హైపవర్ ప్యానెల్ సమావేశం జరుగుతుందని సమాచారం.

కమిటీ ఏకాభిప్రాయం లేదంటే మెజారిటీ ఆధారంగా ఇద్దరి పేర్లను కమిషనర్లుగా నిర్ణయించి రాష్ట్రపతికి సిఫారసు చేయనున్నారు. అనంతరం నియామకానికి సంబంధించి నోటిఫికేషన్‌ను రాష్ట్రపతి అధికారికంగా విడుదల చేస్తారు. మొన్నటి వరకు ఎన్నికల కమిషనర్లుగా అనుప్ చంద్రపాండే, అరుణ్ గోయల్ కొనసాగారు. ఫిబ్రవరి 14 నాటికి 65 సంవత్సరాలు పూర్తికావడంతో అనుప్ చంద్రపాండే పదవీ విరమణ చేశారు. అరుణ్ గోయల్ ఇటీవల ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్‌లో ప్రస్తుతం సీఈసీ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.

# ఎలక్టోరల్ బాండ్ల కేసుపై అన్ని వివరాలు గడువులోగా వెల్లడిస్తాం

## : రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల కేసుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీంకోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. ఈ మేరకు మీడియాతో ఆయన అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. జమ్ముకశ్మీర్‌తో సహా దేశ వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 'ప్రజాస్వామ్య పండుగ'లో ఉత్సాహంగా పాల్గొవాలని అభ్యర్థిస్తున్నట్లు సీఈసీ అన్నారు.కాగా, '2024 ఫిబ్రవరి 15, మార్చి 11 నాటి ఆర్డంలో (2017 .880 విషయంలో) ఎస్‌బీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలకు



అనుగుణంగా, మార్చి 12న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి ఎస్‌బీఐ అందించింది' అని ఎన్నికల సంఘం మంగళవారం పోస్ట్ చేసింది.మరోవైపు 2019 నుంచి 2024 వరకు సుమారు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఇందులో ఇప్పటికే 22,030 బాండ్లను రిడీమ్ చేసినట్లు వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాండ్ల డేటాను సమర్పించినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ సమాచారాన్ని పెన్‌డ్రైవ్‌లో ఈసీకి అందించినట్లు చెప్పింది. రెండు పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.అయితే మార్చి 15 సాయంత్రం 5 గంటలలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

# నిజ్జర్ హత్య కేసులో ఆధారాలు ఏవీ..?

## కెనడాను ప్రశ్నించిన ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం

**హైదరాబాద్ :**తొమ్మిది నెలల క్రితం కెనడాలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య ఘటన భారత్ కెనడా మధ్య దౌత్యపరమైన విభేదాలకు దారి తీసింది. నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ స్వయానా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన ఆధా రాలు తమ వద్ద ఉన్నాయంటూ నమ్మించారు. ఈ నిఘా సమాచారాన్ని 'ఫైవ్ ఐస్' భాగస్వామ్య దేశాలతో పంచుకున్నట్లు తెలిపింది. అయితే ట్రూడో



ఆరోపణలను ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం న్యూజిలాండ్ తాజాగా కొట్టిపారేసింది. 'ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్' భాగమైనప్పటికీ ట్రూడో ప్రభుత్వం ఎటువంటి సాక్ష్యాలను పంచుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కెనడా ఆరోపణలపై అనుమానం వ్యక్తం చేసింది.ఈ కేసులో నిఘా సమాచార మార్పిడి కోసం 'ఫైవ్ ఐస్' కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కూటమిలో న్యూజిలాండ్, కెనడాతోపాటు అమెరికా, యూకే, ఆస్ట్రేలియా సభ్యదేశాలుగా ఉన్నాయి. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ఉప ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన మాట్లాడారు.

## రామగుండం బీ థర్మల్‌లో నిలిచిన విద్యుదుత్పత్తి

**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం బీ థర్మల్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి మళ్లీ అంతరాయంకలిగింది. మంగళ వారం సాయంత్రం బాయిలర్ ట్యూబ్ లికేజీగా



గుర్తించిన ఇంజినీర్లు వెంటనే యూనిట్‌లో విద్యుత్‌ను నిలిపివేసి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. గురువారం సాయంత్రం వరకు ఉత్పత్తి దశలోకి వచ్చేలా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ విద్యుత్ కేంద్రం తన 50 ఏళ్ల జీవితకాలం పూర్తి చేసుకోగా, తరుచూ యూనిట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ, విద్యు దుత్పత్తికి బ్రేక్ పడుతున్నది. ఇటీవల ప్లాంటులో జరిగిన చిన్న ఫైర్ యాక్సిడెంట్‌తో సాంకేతిక సమస్యలు మరింత పెరిగి, గత నెల రోజుల వ్యవధిలోనే మూడు సార్లు విద్యుదుత్పత్తికి ఆటంకం జరిగింది.

## భక్తితో చోరీ.. దేవుడ్ని ప్రార్థించి

### విగ్రహం దొంగిలించిన వ్యక్తి



**లక్నో:** ఒక వ్యక్తి చాలా భక్తితో దొంగతనానికి పాల్పడ్డాడు. గుడిలోని దేవుడికి ప్రార్థించి అక్కడి విగ్రహాన్ని చోరీ చేశాడు. ఆలయంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సం ఘటన జరిగింది. ఈ నెల 12న అబ్దు ల్లా పూర్ ప్రాంతంలోని శివాలయంలోకి ఒక వ్య క్తి ప్రవేశించాడు. తొలుత చాలా భక్తిభావాన్ని ప్రదర్శించాడు. అక్కడున్న దేవుళ్లకు దండం పెట్టి ప్రార్థించాడు. అంతలో బయటకు వెళ్లి ఎవరైనా వస్తున్నారేమోనని చూశాడు. తిరిగి గుడిలోకి వచ్చాడు. దేవుడి విగ్రహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి అక్కడి నుంచి జారు కున్నాడు.కాగా, ఆ గుడిలోని సీసీటీవీలో రి కార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైర ల్ అయ్యింది. దీంతో పోలీసులు ఈ సంఘటనపై స్పందించారు. ఆ శివాలయంలో రాగితో చేసిన శివలింగంపై ఉన్న నాగదేవత విగ్రహాన్ని దొంగ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆ వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

## రూ.8400కోట్లతో ఢిల్లీలో మెట్రో

### విస్తరణ.. కేంద్ర కేబినెట్ ఆమోదం..

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా రెండు కారి డార్లలో మెట్రో నిర్మాణానికి కేంద్ర కేబి నెట్ ఆమోదముద్ర వేసింది. ఇందుకు రూ.8 400కోట్లు ఖర్చవనున్నది. కేబినెట్ నిర్ణ యాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వివరించారు. తొలి కారిడార్ లజ్‌పత్‌నగర్ నుంచి సాకేత్



జీ బ్లాక్ మధ్య.. 8.4 కిలోమీటర్లు ఉంటుందన్నారు. రెండో కారిడార్ ఇంద్రలోక్ నుంచి ఇంద్రప్రస్థ మధ్య 12.4 కిలోమీటర్లు ఉంటుం దన్నా రు.రెండు కారిడార్లలో 2029 మార్చి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. లజ్ పత్ నగర్-సాకేత్ మధ్య నిర్మించనున్న మెట్రో బ్లాక్ సిల్వర్, మెజెంటా,
పింక్, వైలె ట్ లైన్లను కలుపుతుందని కేంద్ర మంత్రి తెలి పారు. ఈ మార్గంలో ఎనిమిది స్టేషన్లు ఉం టా యన్నారు. ఇంద్రలోక్-ఇంద్రప్రస్థ మధ్య నిర్మించనున్న 12.377 కిలోమీటర్ల కారి డార్ గ్రీన్‌లైన్ పొడి గించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ వివరి ంచారు. ఇక్కడి ఎరుపు, పసు పు, ఎయి ర్‌పోర్ట్ లైన్, మెజెంటా, వైలెట్, బ్లూలైన్‌లోకి మారే అవకాశం ఉంటుందని వివరించారు.

## జగిత్యాల జిల్లాలో రహదారిపై మద్యం వ్యాన్ బోల్తా



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాలో రహ దారిపై మద్యం వ్యాన్ బోల్తా పడటంతో సుమా రు 50 లక్షల ఆస్తి నష్టం జరిగింది. వివ రాల్లోకి వెళ్తే..మద్యం లోడ్‌తో జగి త్యాల-కరీంనగర్ రహదారిపై చేసుకుంది.

## ఓటీటీలోకి రాబోతున్న వాజ్‌పేయీ బయోపిక్..
# స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ సీనియర్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మై అటల్ హూ'. భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమారాగా జనవరి 19న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. ఇక థియేటర్ ప్రేక్షకులను అల రించిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో మార్చి 14వ తేదీ నుంచి ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని జీ5 ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమాకు రవి జాదవ్ దర్శకత్వం వహించగా.. వినోద్ భానుశాలి, సందీప్ సంయుక్తంగా నిర్మించారు.

## 'బుట్టబోమ్మ' పాటకు డ్యాన్స్ చేసిన హాలీవుడ్ సింగర్ ఎడ్ షీరన్



2020లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా బుట్టబోమ్మ, రాములో రాములా పాటలకైతే లాక్‌డౌన్‌లో జనాలు రీల్స్ చేసి వదిలారు. ఇక బుట్టబోమ్మ పాటకు ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా స్టెప్పులేసిన విషయం తెలిసిందే. ఈ వీడియోపై అల్లు అర్జున్ కూడా స్పందించాడు.అయితే తాజాగా బుట్టబోమ్మ పాటకు హాలీవుడ్ ఫేమస్ సింగర్ 'ఎడ్ షీరన్' డ్యాన్స్ చేశాడు. ఈ పాట పాడిన బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్, 'ఎడ్ షీరన్' ఒక పార్టీలో కలువగా.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, తన గామి చిత్రయూనిట్‌తో దర్శించుకున్నారు. బుధవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చాందిని చౌదరి ఇతర యూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గామి చిత్రయూనిట్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా.

## వివాహ బంధంలోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ హీరోయిన్



బాలీవుడ్ నటి మీరా చోప్రా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా మంగళవారం ఏడడుగులు వేసింది. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి పెళ్లి జరుగగా మీరా చోప్రా తన వివాహ ఫోటో లను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇక ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక గ్రాండ్?గా జరిగింది. ప్రియాంక చోప్రా, పరిణితి చోప్రా.. మీరాకు కజిన్లు. చోప్రా కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. అయితే ఈ పెళ్లికి ప్రియాంక చోప్రా రాలేదు.పవన్ కళ్యాణ్ 'బంగారం' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మీరా చోప్రా. ఆ తర్వాత 'వానస, మారో', 'గ్రీకు వీరుడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మీరా ప్రస్తుతం సఫేద్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సినీ పరిశ్రమలో 25 ఏళ్లు పూర్తి .. ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్న దేవిశ్రీప్రసాద్



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన సంగీతంతో తెలుగు కుర్రకారును ఒక ఊపు ఊపాడు. దేవి సినిమాతో మొదలైన ఇతడి ప్రయాణం నీ కోసం, ఆనందం, ఖడ్గం, బొమ్మరిల్లు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, మన్మథుడు, ఆర్య , పుష్ప, వాల్తేరు వీరయ్య లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో ముందుకుసాగుతుంది.అయితే సంగీత దర్శ కుడిగా ఎంట్రీ ఇచ్చి మంగళవారంతో 25 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా తనకు సంగీత గురువైనా మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని దేవిశ్రీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం దేవిశ్రీ పుష్ప 2 సినిమాతో పాటు తమిళంలో రత్తం సినిమా చేస్తున్నాడు.

## విక్రమ్ తనయుడితో రొమాన్స్ చేయనున్న అనుపమ



మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే రీసెంట్‌గా ఈగల్ సినిమాలో మెరిసిన ఈ భామ టిల్లు 2తో సందడి చేయనుంది. అయితే అనుపమ తాజాగా ఒక తమిళ సినిమా ఓకే చేసింది. గతేడాది మామన్నన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్‌తో తన నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయబోతుంది. ఇక ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్నాడు.స్పోర్ట్స్ డ్రామాలో ఈ సినిమా రాబోతుండగా.. అప్లాస్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలో మొదటిసారి అనుపమ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. మరి ఈ సినిమాని కేవలం తమిళ్ లోనే రిలీజ్ చేస్తారా? లేక తెలుగులో కూడా రిలీజ్ చేస్తారా చూడాలి.

## సాంకేతిక సంచలనం వార్ 2



సాంకేతికత ఏ స్థాయికి చేరిందంటే.. హీరోలు లేకుండానే హీరోలకు సంబంధించిన సీన్స్ తీస్తున్నారు. ఒకట్రెండు సీన్స్ కాదు.. ఏకంగా షెడ్యూల్సే చేస్తున్నారు. ప్రస్తు తం యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న సినిమా 'వార్-2'. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీయార్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే హృతిక్ షూటింగ్‌లో అడుగుపెట్టారు. షూటింగ్ మొత్తం స్టూడియోలోనే గ్రీన్‌మ్యాట్‌లో తీస్తున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ.



## 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయింది.. 'లాల్ సలాం' డిజాస్టర్‌పై ఐశ్వర్యా రజనీకాంత్




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం లాల్‌సలామ్. ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 9న భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ఫెయిల్యూర్‌కు కారణం రజినీకాంతే అని ఐశ్వర్య రజినీకాంత్ అని ప్రకటించిన విషయం తెలిసిందే. రజనీకాంత్ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రజెంటేషన్‌కు సంబంధించి స్క్రిప్ట్‌లో కొన్ని మార్పుచేర్పులు చేసి.. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేశాం. ఈ మార్పులు సినిమా పరాజయానికి కారణమయ్యాయి. అని ఐశ్వర్య తెలిపింది. అయితే తాజాగా ఈ మూవీ పరాజయానికి సంబంధించి మరో విషయాన్ని పంచుకుంది.ఈ మూవీ ఫస్ట్ అఫ్‌కు సంబంధించి 21 రోజుల ఫుటేజ్ కోల్పోయినట్లు ఐశ్వర్య తాజాగా వెల్లడించింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్ది అది పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికి విష్ణు విశాల్, నాన్న (రజనీకాంత్) సహా మరికొంతమంది నటులు వేరే సినిమాల కోసం గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' ఈ ప్రభావం సినిమాపై గట్టిగా పడిందంటూ ఐశ్వర్య చెప్పుకొచ్చింది.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న రజనీకాంత్ కుమార్తెలు



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామిని రజనీకాంత్ కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వీరు స్వామివారి సేవలో పాల్గొని గర్భాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి రంగ నాయ కుల మండపంలో పండి తులు ఆశీర్వచనం చేసి తీర్థప్ర సాదాలను అంద జేశారు అదేవిధంగా టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, గామి చిత్ర యూనిట్‌తో బుధ వారం ఉద యం దర్శిం చుకున్నారు. తిరు మల చేరు కున్న విశ్వక్ సేన్, నటి చాందిని చౌదరి, ఇతర యూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజి టివ్ టాక్‌తో దూసు కుపో తుంది.విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా తదితరులు ఈ సినిమాలో ప్రధాన పోషించారు.

## ఆ ప్రొడ్యూసర్ ఎవరో చెప్పిన షారన్ స్టోన్



లాస్ ఏంజిల్స్: హాలీవుడ్ తార షారన్ స్టోన్ ఒకప్పుడు ఫేమస్. ఆమె నటించిన బేసిక్ ఇన్‌స్టింక్ ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ మూవీలో ఉన్న శృంగార సన్నివేశాలు అప్పట్లో పెద్ద ట్రెండ్ సెట్ చేశాయి. అయితే ఓ ప్రొడ్యూసర్ తనను వేధించిన విషయాన్ని ఆమె గతంలో ఓ సారి గుర్తి చేసింది. ఇప్పుడు ఆ ప్రొడ్యూసర్ ఎవరన్న విషయాన్ని ఆమె చెప్పేసింది. ఓ చిత్రంలో తనతో పాటు నటిస్తున్న బిల్లీ బాల్డ్‌విన్‌తో శృంగారంలో పాల్గొనాలని ప్రొడ్యూసర్ రాబర్ట్ ఈవెన్స్ తనను బలవంత పెట్టినట్లు షారన్ గుర్తు చేశారు. స్పాటిఫ్స్ లూయిస్ థిరాక్స్ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్ల డించారు.గాడ్‌ఫాదర్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ ఓసారి తనను ఆఫీసుకు రమ్మనాన్నడని, షూటింగ్ మధ్య లో ఆ ప్రొడ్యూసర్ మాట్లాడుతూ.. బిల్లీ బాల్డ్‌వి న్‌తో చనువుగా ఉంటే, సినీ సన్నివేశాలు మరింత రసవత్తరంగా వస్తాయని చెప్పినట్లు షారన్ పేర్కొన్నది. 1993లో రిలీజైన థ్రిల్లర్ సినిమా షూట్ సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. నటుడు బిల్లీ బాల్డ్‌వన్‌తో శృంగారంలో పాల్గొనాలని, ఎందుకంటే అప్పుడు హీరోతో నటిస్తున్న సమయంలో సీన్‌ను పండించవచ్చు అన్న అభిప్రాయాన్ని ఆ ప్రొడ్యూసర్ వ్యక్తం చేసినట్లు షారన్ తెలిపింది. ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ బాగుండాలంటే, బిల్లీతో శృంగారం చేయాలని ఆ ప్రొడ్యూసర్ ప్రలోబ పెట్టినట్లు ఆమె చెప్పింది.నటి షారన్ స్టోన్ చేసిన ఆరోపణలకు నటుడు బిల్లీ బాల్డ్‌విన్ కౌంటర్ ఇచ్చారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో భారీ పోస్టు చేశారు. షారన్ స్టోన్‌పై తానో పుస్తకాన్ని రాయనున్నట్లు చెప్పాడు. అందులో ఆమె చేసిన పనులన్నీ చెప్పనున్నట్లు ఆ నటుడు పేర్కొన్నాడు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com